# జమీన్ రైతు

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 50
12-12-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు - శ్రీరామమూర్తి


# జిల్లా కమిటీలపైనే ఎన్నికల భారం!

పి. సి. సి. కార్యవర్గ సమావేశానికి ఈసారి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులను కూడా పిలిచారు. అందరినీ మాట్లాడమన్నారు. అందువల్ల సమావేశం నాలుగు గంటలపాటు జరిగింది. రాబోయే మండల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికను స్థానిక కాంగ్రెస్ కమిటీలకు, జిల్లా కాంగ్రెసు కమిటీలకే వదిలివేశారు. ఏకాభిప్రాయం లేనిచోట పిసిసి తీర్పుకు కట్టుబడవలసివుంటుంది. జిల్లా కాంగ్రెసు కమిటీలలో ఏకాభిప్రాయానికి వెళ్లారు. ప్రకాశంవంటిచోట్ల అభ్యర్థుల ఎంపికలో పెక్కు పేచీలు తలెత్తే ప్రమాదంవుంది. అందువల్ల కొన్నిచోట్ల జిల్లాస్థాయిలోకూడ అభ్యర్థుల ఎంపిక కమిటీలను ఏర్పాటుచేస్తున్నారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడిపై ఎంత మాత్రం నమ్మకంలేని ప్రకాశంజిల్లాలో ఇటువంటి ఏర్పాటుచేస్తున్నారు జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను మార్పు చేసే ఆలోచన లేదని, తమకు అసలు అటువంటి అధికారంకూడా లేదని శ్రీ వెంగళరావు స్పష్టంచేయడంతో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శ్రీ జాలయ్యను, కృష్ణా డిసిసి అధ్యక్షుడు శ్రీ కోనేరు రంగారావునుమార్చుచేయాలని అంతకుముందు పట్టుబట్టిన ఆయా జిల్లాలనాయకులు ప్రస్తుతానికి రాజీపడ్డారు. శ్రీ జాలయ్యను మార్పుచేయడానికి ససేమిరా వీలుకాదని పిసిసి కార్యదర్శి శ్రీ దామోదరం మునుస్వామి గట్టిగా పట్టుపట్టారు. నెల్లూరు డిసిసి అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డికి మరో కార్యదర్శి మండలి వెంకటకృష్ణారావు అండదండలు బాగున్నాయి.

అభ్యర్థుల ఎంపిక బాధ్యతను జిల్లా కాంగ్రెసు కమిటీలకు, ఆయా జిల్లాలలో ప్రముఖులుగావున్న నాయకులకు అప్పగించడంద్వారా శ్రీ వెంగళరావు బసవు బాధ్యతలనుంచి ఒకవిధంగా తప్పించుకున్నారు. గెలిచే అవకాశాలు వున్న అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని ఆయన స్థానిక నాయకులను కోరారు. అందువల్ల గెలుపు ఓటములకు బాధ్యత ఆయా స్థానిక నాయకులదే అవుతుంది. మొత్తంమీద కాంగ్రెసుకు ఘనవిజయం కనుక లభిస్తే తన వ్యూహం ఫలించిందని శ్రీ వెంగళరావు ఢిల్లీలో చెప్పుకోవచ్చు. ఎలాగూ అక్కడ మెప్పు లభిస్తుంది. ఒకవేళ అనుకున్నంతగా విజయాలు రాకపోతే స్థానిక ఎన్నికలు కాబట్టి స్థానికంగానే నిర్ణయాలు జరిగాయని, పి. సి. సి. ప్రమేయం ఇందులో చాలా తక్కువ అని ఆయన అధిష్టానవర్గానికి వివరించవచ్చు. ఉభయత్రాకూడ శ్రీ వెంగళరావుకు ఉపయోగంగా మలచుకోవడానికి వీలువున్న నిర్ణయం ఇది. అయితే ఒక్క విషయం కాదనడానికి వీలులేదు. శ్రీ వెంగళరావు అనుకూల ప్రతికూలాలు ఎలావున్నా, స్థానికులకే నిర్ణయాలు వదలివేయడం మంచి సంప్రదాయం. అసలు ఏ ఎన్నికలలో అయినా క్రింది స్థాయి నుంచి అభిప్రాయాలు రావాలి. వాటిలో మంచి చెడులను అన్నికోణాల నుంచి పరిశీలించి రాష్ట్ర కేంద్రస్థాయిలో తుది నిర్ణయం జరగా . అధికారం ఇచ్చినంత మాత్రాన దిగువస్థాయిలో అంతా ఏకాభిప్రాయంగా జరిగిపోతుందని అనుకోవడం భ్రమ. ఎలాగూ చాలా వివాదాలు హైదరాబాదు చేరుతాయి. అందుకే వాటిని పరిష్కరించే నిమిత్తం శ్రీ వెంగళరావు రాష్ట్ర స్థాయిలో ఎన్నికల సంఘాన్ని (సివిక్ బాడీ) ఏర్పాటు చేస్తున్నారు. సీనియర్ కాంగ్రెసు నాయకులు ఈ సంఘంలో వుంటారు. అభ్యర్థుల విషయంలో తుది నిర్ణయాధికారం ఈసంఘానికి వుంటుంది. అభ్యర్థులఎంపిక బాధ్యతను క్రింది సంఘాలకు అప్పగించినంత మాత్రాన శ్రీ వెంగళరావు బాధ్యత నిజానికి తీసిపోయినట్టుకాదు. స్థానిక సంస్థలలో శ్రీ రామారావు ప్రధాన ప్రత్యర్థిగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించవలసిన ప్రధాన బాధ్యత శ్రీ వెంగళరావుపై వుంది స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రధానమంత్రి ప్రచారంచేసే సంప్రదాయం కాదు కనుక ఆ బాధ్యత పూర్తిగా రాష్ట్ర నాయకులే నిర్వర్తించవలసి ఉంది. శ్రీ వెంగళరావు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో

—కొరకు 7వ పేజీలో

**మండలాల కోసం**
**జలగం వెంగళరావు**
**మంచి వ్యూహమే పన్నుతున్నారు!**

మా హైదరాబాదు
ప్రతినిధి


## గొప్ప తగ్గింపు ధరలు

# Crown TV

**(Based on NEC Japan Technology)**

క్రౌన్ కలర్ టి.వి.లు రు.1000/- నుండి రు.1200/- తక్కువగా అహమ్మదాబాద్ ధరలకే లభించుచున్నవి.

| మోడల్ | ధర |
|---|---|
| CT 701 DX | Rs. 8250/- |
| CT 701 DX (R) | ,, 9200/- |
| CT 701 M (R) | ,, 10200/- |
| CT 701 M | ,, 9300/- |

నెల్లూరుజిల్లా ఏకైక అధరైజ్డ్ సేల్స్ & సర్వీస్ డీలర్లు: ఫోన్: 5428

## స్టీరియో సౌండ్స్

ట్రంకురోడ్డు (ఇండియన్ బ్యాంకు ఎదురుగా) నెల్లూరు-1

అనధికార డీలర్లవద్ద కొనుగోలుచేసి మోసపోకండి

అన్ని B & W TV లకు రు. 100/- నుండి 200/- వరకు డిస్కౌంట్ కలదు,

స్వంతయిల్లు కావాలనుకొన్నారా!

తల్పగిరి హౌసింగ్ స్కీములో చేరండి!! ఇల్లు స్వంతంచేసుకోండి!!!

# తల్పగిరి కాలని

## దర్గామిట్ట - ఆటోనగరు ప్రక్కన - నెల్లూరు

నెలసరి వాయిదా పద్ధతిలో పైకము చెల్లించి
స్వంత గృహమును పొందవచ్చును!

1. మా స్కీములో 200 ప్లాట్లు గలవు. 200 మంది సభ్యులకు మాత్రమే అవకాశంకలదు,
2. ప్లాటు విస్తీర్ణము 2400 చదరపు అడుగులు (33⅓ అంకణములు) 60'×40'
3. కట్టుబడి విస్తీర్ణము: 560 చ. అ.
4. మొదట రు. 15000/- చెల్లించి తరువాత నెల-1కి రు. 800/- చొప్పున వాయిదాల రూపములో చెల్లించు పద్ధతిన మీరు ఒక స్వంత గృహమును పొందండి.
5. 14-12-86 తేది నుండి ప్రతి ఆదివారము 10 గంటలకు స్థలం చూచుటకు మా ఆఫీసు నుండితీసుకొనిపోవుటకు యేర్పాటు చేయబడినది,
6. వెంటనే రు. 500/- టోకన్ అడ్వాన్సు చెల్లించి మీ ప్లాటు రిజర్వుచేసుకొను సదుపాయము కలదు,

—: వివరములకు :—

**జె. ఎల్. నారాయణ**
మేనేజింగ్ పార్టనర్
జె. ఎల్. నారాయణ అండ్ కంపెనీ (రిజిస్టర్డు)
14/291, ఊర్వసి కాంప్లెక్సు
కాపువీధి, నెల్లూరు-524 001. ఫోన్: 6729

J. C., Lion., Avopa
H. G. F J. L. NARAYANA
Mg. Partner: Talpagiri Housing Scheme
2. Real Estates Business & Buildings Contractors. 3 Proprietor. Madhavi Silver Palace. 4. Mg. Partner: Ramakrishna Traders, 5. Simhapuri Real Estates. 6. Partner: Ayyappa Traders.

# నెల్లూరు గుసగుసలు

## విమర్శకుడు

### సమ్మె

ఎన్జీఓల సమ్మె నెల్లూరు లో కూడా ఉద్ధృతంగా సాగుతూంది. ఏ ఆఫీసు లోనూ పనిపాటలు లేవు. కుర్చీలు, టేబుళ్లు దుమ్ముకొట్టుకొని పోతున్నాయి; ఫైళ్లు దీర్ఘనిద్రలో వున్నాయి. జెసిఎయు సమ్మె విరమణ ప్రకటనకూడా కిందవారిలో ఎటువంటి ప్రభావం చూపలేదు. విడిగాలు, డిప్లొమా ఇంజనీర్లు, రిగ్ ఉద్యోగులు, అందరూ తమ నిఃఘంటదేశం ధిక్కరించి హైకమాండర్‌నే వరించారు.

సమ్మె మూలంగా ప్రజలెదుర్కొంటున్న ఇబ్బందులన్నిన్ని కాదు. ప్రభుత్వాఫీసులలో చిన్నపని పడిన ప్రతివారూ విలవిలలాడిపోతున్నారు. ఆఖరకు పి డబ్ల్యు డి కాలువల క్రింద పొలందల వున్న రైతుల పరిస్థితికూడా నరకంగా వుంది. తూములెత్తేవారు లేరు, దించేవారూ లేరు.

టౌన్‌లో వ్యాపారాలు కూడా సగం పైగా మూతపడినాయి. ఈపాటికే మొదలు కావలసిన క్రిస్మస్ సందడి ఎక్కడా కన్పించడంలేదు. హోటళ్ళు, బార్లు సైతం ఈగలు తోలుకుంటున్నాయి.

ఎన్జీఓల నాయకుడు శ్రీ పూర్ణచంద్రరావు 9 తేది నెల్లూరు వచ్చి, ఉద్యోగులకు ధైర్యం నూరిపోసిపోయారు. టౌన్ హాలులో ఆయన బహిరంగ సభకు జనం కిటకిటలాడారు. కోర్కెలు తీరేదాకా సమ్మె విరమణ జరగదని, సాధారణ కివరాండ్ల ఎన్జీ ఉద్యోగుల ప్రజాస్వామ్య హక్కులు ఇప్పుడు ప్రమాదంగా పరిశీలనకు వస్తున్నాయని చెప్పారాయన.

### బంద్

ఎన్జీఓలు పిలుపునిచ్చిన 12 తేది బంద్ ప్రభావం నెల్లూరులో పెద్దగా కన్పించలేదు. అంగళ్ళు, స్కూళ్ళు, బ్యాంకులు మూసేశారుగాని, రోడ్డు వాహనాల రాకపోకలకు అంతరాయమేమీ కల్గలేదు. ఆర్‌టిసి అధికారులు పంతాని కన్నట్టు టౌన్‌లో నాలుగైదు బస్సులు తగిన బందోబస్తుతో నడిపారు గాని, వాటిలో ఎక్కేవారే కన్పించలేదు.

పోలీసులు మాత్రం జోరుగానే పోయారు. కన్పడిన ఎన్జీఓనల్లా పట్టుకొని కోర్టులో తోసేశారు. ఎన్జీఓ హోం దగ్గరకూడా ఈ అరెస్టులు జరిగినట్టున్నాయి. కొందరు ఎల్.ఎస్‌యు కార్యకర్తలను కూడా లాకప్‌లో వేశారట.

### "నాదెండ్లకు భోజనం పెట్టలేదు"

గతవారం రెవిన్యూమంత్రి విజృంభణ వార్తలో, మాజీమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఇటీవల నెల్లూరు వచ్చిన నాదెండ్ల భాస్కరరావుకు భోజనంపెట్టి, కారు ఇచ్చి సాగనంపారని వ్రాశాము; ఆ వార్త సరికాదని, తాను నాదెండ్లకు భోజనమే కాదు, కాఫీకూడా ఇవ్వలేదని ఆనం వెంకటరెడ్డిగారు చెప్తున్నారు.

### పొగాకు బోర్డుకు నెల్లూరీయుడు

కొ. వ. టట. ఐ. సి. కాంగ్రెస్ నేత శ్రీ కా. కాటి గోపాలరెడ్డి కేంద్ర పొగాకు బోర్డు సభ్యుడిగా నియమితులైనారు.

పొగాకు ఉత్పత్తిదారుడుగా వ్యవసాయంలో పొందిన నష్టానికి ఇది పరిహారమనుకోవచ్చా? అర్హుడైన వ్యక్తి. జీవితంలో తొలిసారిగా చిన్నపదవి పొందిన గోపాలరెడ్డికి మా అభినందనలు.

### అదృశ్యానికి అనారోగ్యం కారణమట

తెలుగుదేశం యువఎమ్మెల్యేలు నిన్న మొన్నటి వర్గాలలో కన్పించడంలేదని గతవారం ఇచ్చినవార్తతో వారి ఆచూకీ లభించింది. రాపూరు ఎమ్మెల్యే శ్రీ ఆనం రామనారాయణరెడ్డి "ఇసనోఫిలియా"తో ఇబ్బందిపడుతూ, భాగ్యనగరంలో విశ్రాంతి తీసుకుంటున్నారట; సర్వేపల్లి ఎమ్మెల్యే శ్రీ రామకృష్ణారెడ్డి తండ్రి అనారోగ్యంతో వుండటంవల్ల మద్రాసులో మకాం చేసివున్నారట. వీరిద్దరి అదృశ్యానికి కారణం అనారోగ్యమే నన్నమాట.

ఎమ్మెల్యేల ఆచూకీ తెల్పి, నియోజకవర్గ ప్రజల ఆందోళనను ఉపశమింపచేసిన పాఠకులకు మా కృతజ్ఞతలు.

### సబ్సిడీ ఎరువులు

ఎన్జీఓలసమ్మె జరుగుతున్నా, సబ్సిడీ ఎరువుల పంపకం మాత్రం ఏదో ఒక రకంగా జరిపించేస్తున్నారు కలెక్టరుగారు; జిల్లాకు 3 కోట్ల 75 లక్షల రూపాయలు ఇందుకోసంగా వచ్చాయట. అందువల్ల చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రైతులందరికి రెండున్నరెకరాలకు సరిపడా ఎరువులిస్తారట.

అయితే ఈ కుంభకోణానికి పాసుపుస్తకాల నియమం విధించినట్టున్నారు. శతకర్తు; మన రైతులలో సగంమందికికూడా లేదేమో; ఇప్పుడు పుట్టి దనంకూడా కష్టమైన పని! కస్తూరికము వంటి వాటిని ఆధారంగా తీసుకుని పంపకం చేయించనుంటే, ప్రభుత్వ సహాయం చాలామంది కోల్పోతారు.

### చక్కెరఫ్యాక్టరీ క్రషింగ్

కోవూరు చక్కెరఫ్యాక్టరీలో 1986-87 సంవత్సరానికి క్రషింగ్ సీజన్ 22 తేది ప్రారంభమౌతుందని మేనేజింగ్ డైరక్టర్ శ్రీ కె. వెంకటేశ్వర్లు చెప్పారు.

### జీపుల స్మగ్లింగ్

గుర్తుతెలియని జీపులను విదేశాల నుంచి స్మగ్లింగ్‌చేసి తెస్తున్న ఒకవ్యక్తిని నెల్లూరు సెంట్రల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు 4 తేది పట్టుకున్నారు. వీటి విలువ లక్ష 78 వేలట. నెల్లూరు అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ బి. ఎస్. పవార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కబాడీ పోటీలు

35 వ రాష్ట్రస్థాయి కబాడీ పోటీలు 20, 21 తేదులలో కోవూరులో జరుగుతాయి. 400 మంది స్త్రీ పురుష క్రీడాకారులు పాల్గొంటారట. జనవరి 8 తేది నుంచి హైదరాబాదులో జరుగనున్న జాతీయ కబాడీపోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టు ఎంపిక కూడా ఇక్కడే జరుగుతుందట.

ఇంతపెద్ద పోటీలు, కోవూరువంటి చిన్న గ్రామంలో జరపడం సాహసమే!

### డాక్టర్ జగదీశ్ విదేశీ ప్రయాణం



వి ఆర్ కాలేజి ఫిజిక్స్ లెక్చరరు, ప్రత్యామ్నాయ ఇంధన వనరులలో అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన యువశాస్త్రవేత్త డాక్టర్ జగదీశ్ మరొకసారి విదేశీయాత్రం చేస్తున్నారు. 15 తేది నుంచి ఫిలిప్పీన్స్‌లోని మార్కోస్ మెరియాస్ విశ్వవిద్యాలయంలో జరగనున్న ఒక అంతర్జాతీయ సదస్సుకు ఆయన భారత ప్రతినిధిగా హాజరౌతున్నారు.

ఇప్పటికే పలు యూరప్, అమెరికా సంస్థలలో సభ్యత్వం పొందిన జగదీశ్‌కు ఇటీవలే మరికొన్ని ప్రతిష్ఠాత్మకమైన పదవులు లభించాయి. వియన్నాలోని ఐక్య రాజ్యసమితి పారిశ్రామిక అభివృద్ధి మండలి, పారిస్‌లోని ఐక్య రాజ్య సమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక మండలి (యునెస్కో), రోమ్‌లోని ఐక్యరాజ్య సమితి శిక్షణ పరిశోధనా సంస్థ (యూనిటార్)లు ఆయన్ను తమ ప్రత్యామ్నాయ ఇంధన వనరుల నిపుణునిగా నియమించుకున్నాయి.

దినదినానికి శాస్త్ర రంగంలో ఆకాశమంత ఎత్తుకు ఎదిగిపోతున్న జగదీశ్‌కు మా అభినందనలు.

### రామరెడ్డి వర్ధంతి

సాహితీప్రియుడు, పోషకుడు స్వర్గీయ తిక్కవరపు రామరెడ్డి 13 వర్ధంతి సభ 9 తేది దొడ్ల పద్మావతమ్మ మహిళా గ్రంథాలయంలో జరిగింది. దుష్యారు

—కొరవ 7 వ పేజీలో


మద్రాసునందు హోటల్ నిర్వహణలో కని విని ఎరుగని విచిత్రం

1 క్యారియర్ మీల్స్‌కు
2 ప్లేట్లు చేపల పులుసు లేక
2 ప్లేట్లు ఎగ్ కుర్మా లేక
2 కప్పులు పెరుగు ఉచితం.
రూ. 15-00

ఎవ్వరికీ సాధ్యంకాని ఈ విచిత్రాన్ని మీరు మద్రాసుకు వచ్చినపుడు తప్పకుండా మా హోటల్ నవయుగలో రుచిచూడవలసిందే!

| | | | |
|---|---|---|---|
| చికెన్ ఫ్రై | 6.00 | బోన్‌లెస్ బటర్ చికెన్ | 12.00 |
| మటన్ ఫ్రై | 6.00 | బోన్‌లెస్ డ్రై చికెన్ | 12.00 |
| చికెన్ బిరియాని | 11.00 | జపనీస్ కుయిల్ | 12.00 |
| మటన్ బిరియాని | 11.00 | చిల్లి చికెన్ | 11.00 |
| నవయుగ చికెన్ | 11.00 | చికెన్ రోస్ట్ | 10.00 |
| నవయుగ ప్రాన్ | 11.00 | ఫిష్ ఫ్రై | 5.00 |
| నవయుగ ఫిష్ | 6.00 | ఫిష్ కర్రీ | 5.00 |

"మేము మా హోటల్‌ను ఇంతబాగా నిర్వహిస్తున్నందుకు కారణం మా 22 సం. ల అనుభవం మాత్రమే"

హోటల్ నవయుగ A./C.
న్యూ ఉడ్‌ల్యాండ్స్ ఎదురుగా
మైలాపూరు - మద్రాస్-600 004. ఫోన్ : 76164

## నెల్లూరు ముచ్చట్లు

(౧ వ పేజీ తరువాయి)

రామిరెడ్డి విజ్ఞాన సమితి అధ్యక్షులు శ్రీ సి. వి. రఘునాథరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తనకు పద్యే ఇష్టం అంటూ వుంటే, సంగీత విద్యాం సుడిగా పుట్టాలని వుందన్నారాయన. ఎక్కువమందికి అయనేసభలో ఎందు వల్లనో వేదాంత ధోరణిలో మాట్లాడారు.

వేద సంస్కృత కళాశాల లెక్చరర్ శ్రీ అమృత వాక్కుల శేషకుమార్ ఈ సంద ర్భంగా, హిందీ సాహిత్యంలో సూరదాసు కవితా వైశిష్ట్యాన్ని గురించి ప్రసంగించి, తిక్కవరపు రామిరెడ్డి స్మారక సన్మా నమందుకున్నారు. సభకు శ్రీ గోమకొండ వెంకటసుబ్బయ్య స్వాగత వందనాలు చెప్పారు.

### ఆదర్శ వివాహ వేదిక

యువకులలో కులాంతర, మతాంతర వివాహాలు ప్రోత్సహించడానికి నెల్లూరులో 'ఆదర్శ వివాహవేదిక' అనే సంస్థ ఆవిర్భవించింది. శ్రీ జె వి రెడ్డి దీనికి ప్రారంభోత్సవం చేశారు. వరకట్న దురాచారం రూపుమాపడానికి ఈ సంస్థ కృషి చేయాలన్నారాయన.

మా కవి, శ్రీ శివారెడ్డిగారూ మాట్లాడారు.

### స్వామి అయ్యప్ప

నెల్లూరీయులకు ఏపిచ్చి పడితే అదే; ఇప్పుడు స్వామి అయ్యప్ప భక్తి ఉన్మాదం లాగా నరనరంలో వ్యాపించిపోయి వుంది. ఎక్కడచూసినా నల్ల తుండుల స్వాములవార్లే! ఏ వీధిలో చూసినా భజన బృందాలే! కో ఆపరేటివ్ బ్యాంకు ఆవరణాన్ని తీర్థయాత్రా స్థలంగా మార్చిపారేశారు. అదేమి అలంకరణలు అదేమి జనం, అదేమి భక్తిపారవశ్యం?

తూజులలోని ఈ మూఢభక్తిని డబ్బు చేసుకోవడంలో కూడా నైపుణ్యం సంపాదించేశారు మనవాళ్ళు. ప్రతి అంగడిలో అయ్యప్ప హుండీ దర్శనమిస్తుంది. మైకులుపెట్టి, లాటరీ నడిపి, మ్యాజిక్ చేసే దేవుడి బొమ్మలుపెట్టి డబ్బు దండుతున్నారు.

సామాన్యుడి మనస్సులోని బలహీనతలలో దట్టంగా పేరుకొనిపోయిన దేవుడు అనే భయాన్ని, సెంటిమెంట్‌ను ఎంత సున్నితంగా స్పృశించి ఎంతసులువుగా వేలు పోగుచేయవచ్చో లోకానికి తెలియ వస్తుంది- ఈ అయ్యప్ప సీజన్!


లేటెస్టు వ్యారేజి వెరైటీస్
సఫారి సూట్ మెటీరియల్ వచ్చియున్నవి

VIMAL Raymond's

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి :: నెల్లూరు



# WANTED

An office assistant for a big private limited company, office situated in Nellore with following Qualifications :

★ B. Com.,
★ Short Hand.
★ Lower/Higher Type writing.

Please apply with Biodata & xeroxed Copies of certificates to :

Advt. BOX No. 391.
Zamin Ryot, Nellore-524 001.



PHX

**PHX టెలివిజన్లు ప్రగతిపథంలో ముందంజ**



మరే యితర టివి కన్నా ఎక్కువ
ఆటోమ్యాటిక్ ప్రవర్తనలను కలిగివున్నది

అధికారంపొందిన ఫిలిప్స్ వ్యాపారి

Sales & Service :

Estd. : 1939. Phone: 5078.

PHILIPS

**SAINATHAN & CO.,**

TRUNK ROAD - NELLORE.


## కావలి రైల్వే స్టేషన్‌లో నాటుబాంబులు

కావలి రైల్వేస్టేషన్ ఆవరణంలో 11 తేది రాత్రి 3 నాటుబాంబులు లభించాయి, స్టేషను దూరంగా, ఒక తుమ్మ చెట్టు గుబురు క్రింద వాటిని దాచిపెట్టారట. అదే పదార్థమనుకొని ఒకకుంటి వాటిలో ఒకదానిని కొరికిందట; దానితో అది ప్రేలిపోయిందట. తర్వాత పోలీసులు కలదెలుసుకుని మిగతా రెండింటినీ స్వాధీనం చేసుకున్నారు. ఎవరు, ఎందుకు వీటినిక్కడ దాచివుందారో తెలియదు.

### నకిలీ నోట్లు- వంచకుల అరెస్టు

అల్పసంపాదనకు కక్కుర్తిపడే దురాశాపరులను వలలో వేసుకొని, వంచించే ముఠానొకదానిని కోవూరు పోలీసులు 2 తేది పట్టుకున్నారు. మంచి నోట్లకు పెద్ద మొత్తంలో దొంగనోట్లిస్తామని చెప్పి, మాయచేసి తెల్లకాగితాలకట్టలిచ్చి, పరారుకావడం వీరి వృత్తి అట. పోలీసుల కెట్లనో సమాచారం అంది, పాలుచింతల దగ్గర కాపేసి, ఫియట్ కారులో (బి. ఎం. సి. 1234) ఖుషీగా వస్తుండిన దుష్టచతుష్టయాన్ని అరెస్టు చేశారు. వీరిలో- రామకృష్ణారెడ్డి, పి. కోటారెడ్డి అనేవారు కోవూరీయులేనట; తక్కిన త్రయం బళ్ళారివాసులట. వీరికగ్గరున్న కారు నెల్లూరు అజంతా హోటల్ యజమానిదట కాని, ఆయన తనకారు నెవరో తస్కరించారని, ఈ దగా భాగోతంతో తనకు సంబంధం లేదని చెప్పారట.

### నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయర్ | 16 . 9 అ. |
| సర్వేపల్లి రిజర్వాయరు | 9 . 3 అ. |
| నెల్లూరు చెరువు | 18 . 2 అ. |

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకు (9672) | 1750-00 |
| 2508 | 1550-00 |
| ఐ.ఆర్ 20 | 1600-00 |

### కాంగ్రెస్ రాజకీయాలు

( 2వ పేజీ తరువాయి)

శ్రీకాకుళంజిలా డిసిసి అధ్యక్షత విషయంలోను డా వెంగళరావుగారు మార్పు సాధ్యంకాదని తెల్పి చెప్పినట్టుంది. పాపం ఆ జిల్లా కాంగ్రెస్ వాదులుకూడా ముఖాలు వ్రేలాడేసుకుని ఇంటిముఖం పట్టారట.

### హైదరాబాదు

(మొదటి పేజీ తరువాయి)

ఒకేసారి కాంగ్రెసు ప్రచారానికి నాయకత్వం వహించారు. అయితే రాష్ట్ర స్థాయి ఎన్నికల ప్రచారంలో శ్రీ రామారావు తో తలపడటం అనే ప్రశ్నమీవళ్ళ యుండ ఎపుడూ శ్రీ వెంగళరావు ఒక విధంగా ఎన్నికల పూర్వరంగంలో శ్రీ రామారావు కంటే పై చేయి సాధించారు ప్రాంతీయపార్టీకి నాయకుడు అయిన శ్రీ రామారావు స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక అంతా ఒకచోట కేంద్రీకరిస్తుండగా, జాతీయ పార్టీ నాయకుడుగావున్న శ్రీ వెంగళరావు ఆ బాధ్యతలను వికేంద్రీకరించి స్థానిక నాయకులకే వదలివేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో స్థానిక సంస్థలకు విశేషాధికారాలు ఇవ్వడంలో తెలుగుదేశం ప్రయత్నం వైఫల్యంతోపాటు ఈ అంశంకూడా కాంగ్రెసుకు ప్రధాన సాధనం కాబోతున్నది. ★

## పంచాంగం

### ధనుర్మాసం

15-12-1986 తేది సోమవారం మొదలు 14-1-86 వ తేది బుధవారం వరకు ధనుర్మాసం.

### మూలకార్తె

15-12-1986 తేది సోమవారం రాత్రి 4-18 గంటలకు మూలకార్తె ప్రవేశం.

### డిశంబరు తిథులు

13 శని త్రయోదశి పూర్తి.
14 ఆది త్రయోదశి ఉ. 7-13 గం.వ.
15 సోమ చతుర్దశి ఉ. 8-50 గం. వ.
16 మంగళ పూర్ణిమ ప. 10 46 గం
17 బుధ బహుళ పాడ్యమి
ప. 12-52 గం. వ
18 గురు విదియ వ 3-02 గం. వ
19 శుక్ర తదియ సా. 5-09 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.


Voltas

NEW VEELINE Water Heater



India's first vitreous enamelled water heater

DISTRIBUTORS
REDDY & REDDY
PHONE 3066, NELLORE



## ఖాదీ భాండార్

అలంకార్‌లాడ్జి ఎదురుగా
కాపువీధి - నెల్లూరు

క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భంగా ఖాదీ వస్త్రములపై

రు. 1-కి 40% రిబేటు

8-12-1986 నుండి 17-1-1987 వరకు ఇవ్వబడును.

పాలియెస్టర్‌పై 30%
సిల్కుపై 15% రిబేటు.

గమనిక: నెల్లూరు టౌనులో గవర్నమెంట్ వారిచే అనుమతిపొందిన ఖాదీభాండార్ ఇది ఒక్కటే.

—మేనేజరు



జిహ్వాకొక రుచి
లోకం రీతి!
కోరిన రుచులనెల్లా
కమ్మగావండి, వడ్డించడం
మా ప్రత్యేక రీతి!

ఇండియన్, చైనీస్ వంటకాలు
ఇంతకంటే రుచిగా, శుచిగా
మీరెక్కడా చూచివుండరు.

మా మాటల్లో అతిశయోక్తి లేదు -
కావాలంటే మీరే వచ్చి చూడండి.

KOKILA BAR & RESTAURANT

కోకిల బార్ & రెస్టారెంట్

హోటల్ చిన్ని ఇంటర్‌నేషనల్ ఆవరణంలో
శ్రీనివాసమహల్ సమీపం
నెల్లూరు-524 001

# తిరువళ్ళువర్

(4 వ పేజీ కొరవ)

[illegible]

అందువల్ల వళ్ళువరు ప్రజలకు ధనార్జన చేయమన్నారు. ఆయన దృష్టిలో ఆశయం యెంత ముఖ్యమో దాని సిద్ధికై అనుసరించే మార్గం సైతం అంతే ముఖ్యమైనది. సాధ్యం ఎంత పవిత్రమో సాధన సైతం అంతటి పవిత్రమే. గాంధీ మహాత్ముడుకూడా ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన విషయం జగద్విదితమే. [illegible]

(కొరవ పైవారం)

## అమితాబ్

(9 వ పేజీ కొరవ)

[illegible]

...దర్శకుకు ఫిలిం పాటల నన్నివేశాలను ఇవ్వకూడదని ఢిల్లీ లలితకళోత్సవంలో పాల్గొనకూడదని బొంబాయి సినిమా రంగం నిశ్చయించింది.

[illegible]

అల్లా రాకపోతే మళ్ళీ జనవరి ... నుంచి ఈ 'బంద్'ను తీవ్రతరం చేయాలని బొంబాయి సినిమా రంగం నిశ్చయించింది.

★

## తక్కువ బడ్జెట్ చిత్రాలు

(9 వ పేజీ కొరవ)

కొనుగోలు దారులకు, అటు నిర్మాతలకు లాభదాయకంగానే ఉంటున్నాయి.

[illegible] ...ఉండడం ఎంతో మంచిది.

★

## సినిమా

(9 వ పేజీ కొరవ)

...గింది. కొనుగోలుదారులు తెలివిమీరిన వారవటంతో నిర్మాతలు గగ్గోలు పడిపోతున్నారు.

ఒక విధంగా చూస్తే, కొనుగోలుదారుల పద్ధతి సమంజసంగా వుంది. ఎంతటి కొమ్ములుతిరిగిన డైరెక్టరు, స్టార్లు వున్నా, ఏ పిక్చర్ బాగా ఆడుతుందో, ఏపిక్చర్ బాగా ఆడదో తెలియని ఈరోజుల్లో వాళ్ళు మాత్రం ఏంచేస్తారు? కొందరు బాగా దెబ్బతినిపోయారాయె. వాళ్ళను ఆడిపోసుకోకుండా నిర్మాతలు చక్కని చిత్రాలను నిర్మించడంలో తెలివితేటలు చూపిస్తేసరి.

### చెడుసినిమాల ఫలితం

సినిమాలలో హీరోయిన్‌ను, హీరో అల్లరిచేయడంచూసి ఇటీవల విజయవాడలోని కొందరు విద్యార్థులు, సిద్ధార్థ మహిళా కళాశాలలోని కొందరు ఇంటర్ చదివే విద్యార్థినులపట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణపై డిసెంబర్ 3న అరెస్టయ్యారు. వాళ్ళను ఆ కాలేజి దగ్గరే కాస్సేపు అర్ధనగ్నంగా నిలబెట్టారు పోలీసువారు. ఆ దారంట వచ్చేపోయే వారు చూస్తుంటే, ఆ విద్యార్థులు అవమానంతో క్రుంగిపోయారట. ఆ తర్వాత వారిని కోర్టుకు తీసుకెళ్ళారట.

మొత్తంమీద సినిమాలలో జరిగినట్లు నిజజీవితంలో చేస్తే, ఫలితం ఏమవుతుందో ఆ విద్యార్థులు ఈపాటికి గుర్తించి వుంటారు. కాని, వాళ్ళకు ఆ గతి రావడానికి కారకులు తామేనని దర్శక నిర్మాతలు ఎన్నటికి గుర్తిస్తారో!

### ఎ. కోదండరామిరెడ్డికి పితృవియోగం

నెల్లూరుజిల్లా గంగపట్నంలోని ప్రముఖ రైతు కుటుంబానికి చెందిన డైరెక్టర్ ఎ. కోదండరామిరెడ్డి తండ్రి ఎ. వెంకురెడ్డి ఇటీవల మద్రాసులోని ఒక నర్సింగ్‌హోమ్‌లో గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన వయసు 65. ఆయనకు కోదండరామిరెడ్డికాక ఒక కూతురుకూడావుంది.

### సిల్క్‌స్మిత సంజాయిషీ!

సిల్క్ స్మితకు చాలా చిత్రాల్లో డ్యాన్సులు చేశాక కాస్త విశ్రాంతి అవగానే ఎ. కోదండరామిరెడ్డిలాంటి అగ్ర దర్శకుడు డైరెక్ట్‌చేసే ఒక చిత్రంలో కాస్తవిరుసుగా ప్రవర్తించడంతో ఆమెను ఆ చిత్రం నుంచి తొలగించేశారు. దానితో కసిగా తానే నిర్మాతగా మారింది. ఇటుపైన హీరోయిన్ వేషాలు తప్ప డ్యాన్సులు చేయనంది. ఆమె హీరోయిన్‌గా నటించిన రెండు మూడు చిత్రాలు దెబ్బతిన్నాయి కొన్నిటికి అసలు రిలీజ్ కాలేదు.

[illegible]

### "తలంబ్రాలు" చిన్న నిర్మాతలకు ధైర్యమిచ్చింది

ఎం. ఎస్. రెడ్డి సమర్పణలో ఆయన కుమారుడు ఎం. శ్యామ్ దామోదరరెడ్డి నిర్మించిన "తలంబ్రాలు" లో పేరుమోసిన తారలు లేరు. అయినా, బ్రహ్మాండంగా ఆడుతోంది. అందుకు ముఖ్య కారణం చక్కని కథ, కథనం, మంచి సంగీతం. ఇదివరలో "అంకుశం" తర్వాత డైరెక్టర్ కోడి రామకృష్ణ ఈ చిత్రాన్ని పూర్తిచేశారు. అంతేకాక, నిర్మాణవ్యయం అంత ఎక్కువ కాలేదు. అయినా పిక్చర్ హిట్ అవడంతో చాలామంది నిర్మాతలు ఇలా గే చిన్నచిన్న తారలతో తక్కువ బడ్జెట్‌లో చిత్రాలు తీయాలని ఆలోచిస్తున్నారు. ఇలాంటిమార్పు వస్తేగాని, చక్కనిచిత్రాలు తయారవవు. ఇలాంటి చక్కని చిత్రాలను పోషించాల్సిన బాధ్యత ప్రేక్షకులకూడా వుంది. మంచి మనసు, చక్కని అభిరుచి వున్న నిర్మాత ఎం. ఎస్. రెడ్డి నుంచి ఇలాంటి చిత్రాలు మరికొన్ని ఆశించవచ్చు మనం.


అమ్మబడును

ఫియట్ ఏ. సి. కారు

ఆల్విన్ పుష్పక్ స్కూటర్

వివరములకు :

ఫోన్ : 6888, 5107



తొరపడండి. బంపర్ డిస్కౌంట్

నిర్ణీత కాలంవరకే

B.&W. TV. మీద 240రూ.లు

C.TV. మీద 400రూ.ల నుండి 600రూ. వరకు

UPTRON



వీడియో విజన్

నెల్లూరు. నియర్ ట్రంక్‌రోడ్డు



పలావ్



# జిల్లావార్తలు

(నవ పేజీ తరువాయి)

తెలుగానికి అన్యాయంగా చేసు, ఆ విషయాన్ని పదిగలు జిల్లా వ్యాప్తంగా మొంతే ఆందోళన చేయటం వచనం

### ముత్తుకూరు చెరువు

ముత్తుకూరు చెరువుకట్ట 1979 నుండి ఏలాంటి మరమ్మత్తులకీ నోచుకోక బలహీనపడిపోయిందట. కట్ట తెగిపోయే ప్రమాదం ఉన్నదని. భారీ వర్షాలు కురిసినప్పుడే చెరువు నిండేది. చెరువునిండితే ఎక్కడ అధికాస్త్రా తెగిపోతుందోనని కలుజుపట్టాలు పూర్తికాక ముందే మదవలు ఎత్తేస్తున్నారట. ఇటీవల భారీవర్షాలు కురిసినా ఈ చెరువు వగనూడ నింపలేకపోతున్నారు. చెరువుల మరమ్మత్తుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటుంది; కాని, నీటిపారుదల శాఖ అధికారులు వెంకర్లు పించడం, మరల వాటిని పాడిపంచడం చేస్తున్నారట. దీంతో ఈ చెరువుక్రింద రైతులు పంటలు వేయుటకే అసాధ్యమైపోయింది. ప్రభుత్వం వెంటనే చెరువు మరమ్మత్తులు కాలువల త్రవ్వకాలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

### సూళ్ళూరు పేట రోడ్డు పూడ్చారు

జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ వెనాటి మునిరెడ్డి అధ్యక్షతలో, తెలుగుదేశం పార్టీకి చెందిన దాదాపు 150 మంది కార్యకర్తలు, అనుబంధ సంస్థలు 13 తేది సూళ్ళూరుపేటలోని వీధులు మురుగు కాల్వలు శుభ్రం చేశారట. రోడ్ల మరమ్మతులు చేశారట

### ఆత్మకూరు ఎన్.ఎస్.ఎస్.

ఆత్మకూరు పంచాయతీ సిబ్బంది, స్వీపర్లు తమ సమ్మెలో చేరినందువల్ల పారిశుద్ధ్యం లోపించి పట్టణం గబ్బు పట్టిపోయింది. ఈ కంపు భరించలేక జూనియర్ కాలేజి ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు శ్రీ పి. ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో 19 తేదీ పట్టణంలోని వీధులలో చెత్త చెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు.


### గూడూరు స్టేడియం ప్రారంభోత్సవం

'యుద్ధ ప్రాతిపదిక' అంటారే, అదే రీతిలా అత్రకారం నిర్మాణం జరిగిన గూడూరు, అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియం ప్రారంభోత్సవం 11 తేది జరిగింది. రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రిబ్బను కత్తిరించారు. జూలైలో శంకుస్థాపన చేశారు. దీని కి ఐదు నెలలు తిరిగేసరికి ప్రారంభోత్సవం జరిపించేశారు. గోపాలరెడ్డివంటి యువకుల పట్టుదలతో, దీక్షతో పనిచేశారో ఈ కార్యక్రమం చెప్తుంది. ఈ నిర్మాణ బాధ్యతను ఏ ప్రభుత్వశాఖకో అప్పగించివుంటే కనీసం ఐదేళ్ళయినా పట్టివుండేది, నియమ నిబంధనలను తుంగలో తొక్కారన్న అపవాది విస్మరించరానిది కాకపోయినప్పటికీ, జిల్లాలో తెలుగు గ్రామీణ క్రాంతిపథం క్రింద సార్థకమైన పనంటూ ఏదైనా జరిగివుంటే - అది ఇదేఅవుతుంది.

ఇక్కడ స్టేడియంకు చుట్టూ ప్రహరీ గోడ తదితర ప్రాథమిక వసతులు పూర్తి చేశారు. ఇంకా గ్యాలరీలు, లైటింగువంటి సౌకర్యాలు ఏర్పాటుచేసి స్టేడియంకు సంపూర్ణత చేకూరదు. ఈ వేడి చల్లారక ముందే, గూడూరు సంపన్నులు ఆకొరత కూడా తీర్చడం సముచితం.

ప్రారంభోత్సవ సభను ఎమ్మెల్యే శ్రీ బల్లి దుర్గాప్రసాద్ అధ్యక్షించారు. స్టేడియం కమిటీ కార్యదర్శి శ్రీ జె డి. రెడ్డి నివేదిక సమర్పించారు. ఆర్ అండ్ బి ఎస్. ఇ. శ్రీ కృష్ణమూర్తి తదితరులు మాట్లాడారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. రామమోహనరావు స్వాగతం, డాక్టర్ సి. ఆర్. రెడ్డి వందనాలు చెల్లించారు. స్టేడియం నిర్మాణానికి నిధుల మంజూరులో నిబంధనలతిక్రమించి మాట వాస్తవమేనని, అయితే ప్రజల కోసం జరిగిందికాబట్టి క్షమించేయవచ్చునని మంత్రిగారు సర్దిచెప్పారు.

ఈ స్టేడియం నిర్మాణానికి స్థానికులతో ఆలోచనను పట్టుదలను రేకెత్తించింది-అప్పటి సబ్ కలెక్టర్ శ్రీ వెంకటరమణ; అయితే ఒక్క వక్తకూడా ఆయన కృషికి కృతజ్ఞతలు చెప్పలేకపోయారు. ఈసభలో అదే పెద్దకొరతగా కన్పించింది.



9 తేది రాత్రి తురిమెర్లదగ్గర రాడికల్స్ తగులబెట్టిన ఆర్.టి.సి. బస్సు ఇది.

### గోల్డ్ స్పాట్ కంపెనీ కార్మిక అశాంతి సమసింది

జీతాలు పెంపుకోసం చాలాకాలం నుంచి ఆలజడి చేస్తుండిన గుడిపల్లిపాడు గోల్డ్‌స్పాట్ కంపెనీ కార్మికుల కోర్కెలు తిరాయి ఫ్యాక్టరీ ఎండి శ్రీ ని. చిదంబరం, జె ఎండి. శ్రీ యర్లపల్లి వెంకటేశ్వర్లు కార్మిక సంఘాల కోర్కెలు అంగీకరించారట-దానితో అందరూ పనిలోకి దిగారు.

### ముత్తుకూరు రజకులు

ముత్తుకూరు మండల రజక యువజన సేవాసంఘం సమావేశం ఇటీవల జరిగింది. జిల్లా అధ్యక్షుడు శ్రీ యేటూరు బాలకోటేశ్వరరావు అధ్యక్షించారు; ఉదయగిరి బ్రహ్మయ్య, గోనెం ధర్మయ్య, కవి జయంపు కృష్ణ, తదితరులు మాట్లాడారు. శ్రీ ముక్కంటిబాబు వందనాలు చెప్పారు.

**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 50-00 |
| ఆరు నెలలకు | 26-00 |

విడిప్రతి: ఒక రూపాయి


మా బ్యాంకు అభివృద్ధికి
అహర్నిశం శ్రమించిన
అసాధారణ శ్రామికుడు
మా అందరికీ ఆప్తుడు,
అభిమానపాత్రుడు



## శ్రీ పి. నరసింహం బి.కాం.హెచ్.డి.సి.

(ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు కార్యదర్శి)

'86 డిసెంబరు 4 తేది అకాలమరణం చెందినందుకు చింతిస్తూ, ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

-యాజమాన్యం, సిబ్బంది
ది ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు లిమిటెడ్
ఇందుకూరుపేట


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)